# సుమంగళి

[గత సంచిక తరువాయి]

పెనుగాలికి కంపించే చిరుగేతలతలా ఆసింహగర్జనకు వొణికిపోయింది, ప్రభ ప్రసాద్‌కు ఆవేశంలో కన్నుమిన్ను కానటంలేదు. అతనిబాధంతా ఒక్కటే యిన్నాళ్ళూ ఏ పరువు ప్రతిష్ఠను ప్రాణంకన్నా మిన్నగా చూచుకుంటు న్నాడో: అవే ఈనాడు ధ్వంసమయ్యా యే అన్న ఆవేదన అతనిశరీరాన్ని నిలు వెల్లాదహించి వేస్తుంది పరువు ప్రతి ష్టల ముందు రక్తసంబంధం, మమత ప్రేమఅన్నీ శూన్యమైనాయి అతనిలో.

"ఛీ! నీచురాలా, తల్లితండ్రుల కడుపున చెడబుట్టావు? చిన్ననాటి నుంచి పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు గరిపినందుకు చక్కటి గుణపాఠం చెప్పావు ఛీ ఛీ నీలాంటి పాపిష్ఠిది చెప్పాలని నలుగురికీ ఏమని చెప్పుకోనూ.

ఆవేశంతో అతనితనువు కంపిస్తోంది? పిడికిలకోపంతో ఓగించాడు ప్రభ కొద్ది ధైర్యంతో మెల్లిగా తలెత్తి......

"అన్నయ్యా! క్షమించు కావాలని నేనీదోషం చేయలేదు......" చెప్తున్న ప్రభమాటలు పూర్తికాకమునుపే ఆమె చేత చెంపలు పెళపెళమని మ్రోగాయి.

"ఏముఖంతో సిగ్గువిడిచి అన్నయ్యా అంటున్నావే? నీవు అన్న ఉన్నాడని భావించుకున్నది నాకు మాత్రం చెల్లి ఏనాడో చనిపోయిందని భావి స్తాను. ఛీ! నీలాంటివారికి మరణం తప్ప మరోమార్గంలేదు," అన్నాడు.

సరోజఅయోమయం నుంచి తేరుకొని రివ్వునవచ్చి ప్రసాద్ చేతి నందుకొని "ఏమండీ ఏమిటా పాడు పాటలు." ఆత్రుతగాఅంది ప్రసాద్ క్రోధారుణ నేత్రాలతో భార్యనుచూస్తూ ఒక్క ఊపుతో ఆమెను విదిలించి "ఛీ నోర్మూయ్" ఆవేశంతో బిగ్గరగా అరి చాడు. ఆ ఊపుకు సరోజ పడబోయి నిలద్రొక్కుకుంది ప్రసాద్ అలసిపో యాడు. స్పృహ తప్పిన సోదరివంక ఏహ్యంగాచూచి తూలుతూ లోనికి నడిచాడు,

సరోజ ఒక్కతి మిగిలిపోయింది. మూర్ఛపోయిన ప్రభవంక చూచి జాలిగా కన్నీరుకార్చింది. దగ్గరగావచ్చి చల్లని నీరు ముఖంపై చిలకరించి ఎర్రగా కందిన చెక్కిళ్ళను మృదువుగా తడిమింది.

"అ...మ్మా" బాధగామూల్గి కనులు తెరిచింది ప్రభ సరోజ ఆత్రుతగా ప్రభ ముఖంమీదకి వంగింది. కన్నీట పొరల మధ్య అస్పష్టంగా వదినె ఆకారం కన్పించింది తిరిగి అప్రయత్నంగానే దుఃఖం పొంగుకొచ్చింది.

"వొదినా! ఈ పాపిని ముట్టవద్దు" నీరసంతో వెక్కివెక్కి ఏడవసాగింది. విలపిస్తున్న ప్రభతల నిమురుతూ తను కూడా విలపించింది సరోజ అంతకన్నా పాపం ఆ అభాగ్యురాలు చేయగల్గిం దేముంది?

"రాజా! జీవితంలో ప్రతి వ్యక్తి తప్పులు చేస్తుంటారు. కాని ఏనాటి కైనా చేసిన తప్పును గుర్తించి పశ్చా త్తాపపడి సన్మార్గంలో నడవగల్గితే వారి జీవితాలు ధన్యమైనట్టే తప్పులు చేయ టం మానవుల సహజలక్షణాలయినట్లే. వాటిని సరిదిద్దుకొని సన్మార్గంలో నడ వటం కూడా మానవత్వం ఉన్న మాన వుని లక్షణం కొన్ని తప్పులకు న్యాయ స్థానం శిక్షవిధిస్తుంది. కాని నీలాంటి దోషులకు ఏన్యాయస్థానం శిక్షవిధించ లేదు. ఆ భగవంతుడే నీలాంటి దోషు లకు ఏనాడయినా సరియైన శిక్ష విధించేది.

కోవెలకుంట్ల అరుణ

రాజా! మనంచేసే ఎన్నోతప్పులను ఎవరుగుర్తించలేదని ఆత్మవంచన చేసు కుంటూ పైకి బింకంగా ప్రవర్తిస్తు టాం. కాని మనంచేసే ప్రతి చిన్న తప్పును ఆదేవుడు చూస్తూనేఉంటాడు. నీప్రక్కనుండే వారిని, ఈ సమాజాన్ని నీఅధికారం...... డబ్బుతో తత్కాలి కంగా కప్పిపుచ్చుకోగల్గినా, ఏనాటి కైనా చేసిన తప్పులకు ఫలితం అనుభ వించకపోవు. కాలం ఎప్పుడూ ఒకే రీతిలోఉంటుందనుకోకు. కాలంవక్రించి నీ జీవితం దుర్విధిశాపాలకు గురియైన ప్పుడు నీవు సామాన్య కుటుంబీకుడవై నప్పుడు- నీసోదరో, నీకూతురో యిటు వంటి విషమపరిస్థితినే ఎదుర్కొన్న ప్పుడు...... యిప్పుడు మేము అనుభ విస్తున్న ఆవేదన ఆనాడు నీకర్థమౌతుంది పైలా పచ్చీసుగా తిరుగుతూ, కన్న తండ్రి బాధను గుర్తించక ని ఇచ్చాను సారం ప్రవర్తిస్తూ కనిపించిన ప్రతి యువతితోనూ తిరుగుతూ నీమూలంగా ఎందరో స్త్రీల జీవితాలను అధోగతి పాలుచేసే నీకు ఏనాటికైనా పశ్చాత్తా పం కల్గకపోదు. నీవంటి పురుషులవలన నానాటికి స్త్రీజాతి ఎంత అధోగతి పాలవుతుందో ఆలోచించావా?!"

[15 వ పుట నుండి]

గారు ముఖాలుఅటుతిప్పి కసుక్కున నవ్వారు.

'బ్యూటిఫుల్ కాంప్లెక్షన్! సిస్టర్' అన్నారు అరుణ్ 'సిస్టర్! వాళ్ళకి ఏమేమి నేర్పిస్తావు! 'సా, రా, గాయా, అని కుక్కల్లా, మొరగటం మాత్రం నేర్పి చకు' అన్నాడు నవ్వుతూ అరుణ్,

ఇంతలో లోపలికి దూసుకొచ్చింది రేణు.

'అక్కయ్యా! వాళ్ళిద్దరికి భరతనాట్యం నేర్పించు' అంది.

'నాన్సెన్స్! అక్కయ్యా! నీ కవిఅంత ఇష్టంఅయితే షేక్స్పియరు (షేక్‌స్పియర్) కు ఒక 'డార్క్ లేడీ' ఉన్నట్టు నీకు ఒక డార్క్ గరల్ ఉందిగా! దానికి నేర్పించుకో కాని ఈమూన్ లైట్ కీ మాత్రం ట్విస్ట్, ఫాక్స్‌ట్రాట్, బన్నీహగ్ (Twist, foxtort Bunnvhag) నేర్పించు' అన్నాడు అరుణ్.

'ఒరేయి! నువ్వు ఏమన్నా ఊరుకుంటానుగాని దానికి నలుపు అన్నావంటే మాత్రం వూరుకోను, నువ్వు ఎలా ఉన్నావో ఇంకోళ్ళని అనే ముందర చూసుకో, ఇప్పుడే 'ఉగాండా' నుంచి దిగినట్లున్నావు, అంది దోషంగా కల్పన "ఒరేయి! వెధవా! నోరు మూసుకుని అవతలకి నడు" అంటూ గదమాయించింది లలితమ్మ

X X X

పాప పుట్టి మూడు రోజులయింది. వియ్యంకుడు, వియ్యపురాలు బండిదిగారు. ఇంక లలితమ్మకి అంతా హడావుడిగా ఉంది. ఆవిడ ఎంత వేగంతో పనులు చేసుకుంటోందో అంత వేగంలో ఆవిడ మూతి కూడ "కథ్‌కళి" నృత్యం చేస్తోంది. ఏం! వియ్యపురాలుకూడ తక్కువ తీసిపోలేదు. ఆవిడ మూతి కూడా సవాలుచేస్తోంది. ఇదంతా చూస్తున్న రామకృష్ణయ్యగారికి, వియ్యంకుడుకి ఎవరికి ప్రథమబహుమతి ఇవ్వాలో నిర్ణయించలేక తికమకపడుతూ తెల్లమొహాలు వేసి ఒకరివంక ఒకరు చూసుకున్నారు.

వియ్యపురాలు మెల్లిగా కోడలు దగ్గరికి చేరింది. మనవరాలి నిదగ్గరకు తీసుకొని బుగ్గలు పుణికింది.

అమ్మాయీ! కల్పనా! చక్కగా ఇద్దరికీ సంగీతం చెప్పిచ్చుమ్మా! ఇద్దరూ కలిసి పాడుతుంటే అపరసరస్వతుల్లాగా ఉంటారు. అందులో మరీ ఆ కీర్తన పాడుతుంటే...... ఏదా అదీ! మర్చిపోయాను.... ఆ... గుర్తుకొచ్చింది...... కద్దను వారికి కద్దు...... అయ్యో నాకు దాని రాగం తెలీదుకదూ! చూపిస్తాను! అంటూ కీర్తన ఎత్తుకుంది వియ్యపురాలు. తీగెలు తెగిన ఫిడేల్‌మీద కమాను పెడితే అయినట్లు "కర్" మని శబ్దం వచ్చి ఆగిపోయింది. ఆవిడ పాటా ఆగిపోయింది.

"తలుపుచాటున ఉన్న లలితమ్మ మూతి అటుఇటు తిప్ప [illegible] కాకుండా నవ్వింది తల్లిని చూసి నవ్వాపుకోలేక కిసుక్కున నవ్వింది. కల్పన.

ఏదో నమ్మా! కంఠం ఇలా అయిపోయింది. నవ్వుతున్నావు గదూ! నేను ఈ వయసులో మా అత్తగారిని చూసి నవ్వేదాన్ని గడపఅవతల లలితమ్మ కోసరం చూసింది. అది కనిపెట్టిన లలితమ్మ మెల్లిగా వంటింట్లోకి జారుకుంది. ఇంతలో వియ్యంకుడు వచ్చి "ఏమమ్మా! కులాసాయేనా" అంటూ పాపనిచూసి బుగ్గఆడించి వెళ్ళిపోయారు.

X X X

రామకృష్ణయ్య అందరినీ గమనిస్తూ ఉన్నాడు. అందరూ వచ్చి చూసారు. తమ తమ అభిప్రాయాలు వెల్లడిచేశారు. వెల్లడించనిది ఒక్క అల్లుడు మాత్రమే.

దీర్ఘరోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము (హస్తప్రయోగము, అంగము సన్నగిలి కురచ సంభోగకాలమందు అసంతృప్తినిన్ని) ఒక డోస్‌తో ఎన్నడు కని విని ఎరుగని వీర్యస్తంభన కల్గి హాయినిచ్చును. స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడతగినది ఉబ్బసము, బోదకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మ వ్యాధులు గ్యారంటీ వైద్యము. పోస్టు ద్వారా కూడ చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి కుమారస్వామి దేవర
ట్రావెలర్సుబంగ్లా రోడ్డు
తెనాలి (ఎ..పి)

ఏజంట్లు కావలెను
ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య కేంద్రాలలోను 'చుక్కాని' తమ స్వంత బాధ్యతపై విక్రయించగల డిపాజిటు కట్టగల ఏజంట్లు కావలెను
మేనేజరు
చుక్కాని,
సుల్తాన్ బజారు, హైదరాబాద్.

ఇంతలో పోస్టు అన్న కేక విన వచ్చింది. అల్లుడి దగ్గరనుంచి ఉత్త రం వచ్చింది. తనకి సెలవ ఇప్పుడు దొరకదట. కాబట్టి రావడానికి వీలుబడదట. అమ్మాయికి ఓనెలలో అక్కడికి పంపిస్తే చాలా బాగుం టుందిట. ఇంకా ఈక్రింది వివరాలు వ్రాయాలిట.

పిల్లరంగు, కనుముక్కు, పేరు, జుట్టు పొడుగా, కొలతలు మరి శెలిగ్రాంలో స్థలం లేకపోయె! లేక పోతే అందులోనే తెలిపేవాడిని! అనుకున్నారు. నవ్వుకుంటు రామ కృష్ణయ్యగారు.

ఈ వివరాలన్ని పాపముఖంలో చూచి వ్రాయాలి కాని ఇక్కడ కూర్చుంటే ఎలా వ్రాయడం అయినా తనకివన్ని ఎలా గుర్తుంటా యబ్బా! ఇప్పటికి తన ముఖం ఎలా ఉంటుందని ఎవరన్నా రోడ్డు మీద నిలబెట్టు అడిగితే తను చెప్ప లేడు (వాళ్ళు అద్దం తన ముఖం ఎదుట పెడితేతప్ప,) ఆయన ఉత్త రంలో అమ్మాయి పుట్టిన తేది. నక్షత్రం అన్ని వ్రాశారు. పాప ముఖం గురించి ఏమి వ్రాయాలా అని ఆలోచిస్తూ పెన్ను పరుపు చివరన బెట్టి మంచంమీదికి, పాప ముఖంలోకి వంగారు. పాపచెయ్యి కుదిలింది. పెన్ను క్రింద పడింది. పాప నిద్రలో నవ్వింది. పాళీ విరి గిన పెన్ను ఫక్కుమంది. హాహా కారం చేస్తూ వ్రాస్తున్న ఉత్తరం గాలితోబాటు కిటికీలోంచిదూసుకు పోయింది.

'పాప గడుసుది' అనుకుంటూ అవతలికినడిచారు రామకృష్ణయ్య గారు.

మా ఖాతాదారులకు
మా అభిమానులకు
రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున
మా శుభాకాంక్షలు




శ్రీ లక్ష్మి గణపతి విలాస్
(కాఫీ, ఫలహారముల శాల)

మోజంజాహి మార్కెట్టు,
హైదరాబాద్.

గ్రామ్స్: "మైసూర్ కేఫ్"

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున మా పోషకులకు శ్రేయోభి లాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

నియోమైసూర్ కేఫ్

వెజిటేరియన్ రెస్టోరెంట్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్

స్టేషన్‌రోడ్, నాంపల్లి, హైదరాబాద్.

## సాధారణ ఉగాది చుక్కాని కథల పోటి

మొదటి బహుమతి — రు 100

రెండవ బహుమతి — రు 60

మూడవ బహుమతి — రు 40

ఆఖరు తేది ఫిబ్రవరి 15.